కేంద్ర బడ్జెట్‌లో సవరణలు చేయాలి

■ వామపక్ష, విప్లవ పార్టీల డిమాండ్ ■ జిల్లావ్యాప్తంగా ధర్నా, రాస్తారోకోలు

వరంగల్‌చౌరస్తా: వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో ధర్నా నిర్వహిస్తున్న కమ్యూనిస్టు పార్టీల నాయకులు

వరంగల్‌చౌరస్తా/నర్సంపేట/సంగెం/గీసుగొండ, ఫిబ్రవరి 19: పెట్టుబడిదారీ వ్యవస్థకు అనుకూలంగా కార్మిక, కర్షక శక్తులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 2025-26 వార్షిక బడ్జెట్‌లో మార్పులు చేయాలయని 10 కమ్యూనిస్టు పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో నాయకులు ధర్నా నిర్వహించారు. తెలంగాణకు నిధుల కేటాయింపు పెంచాలని వారు డిమాండ్ చేశారు. నర్సంపేట మండలంలోని మాదన్నపేటలో ఎంసీపీఐ(యూ) నాయకులు కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ పత్రాలను దహనం చేశారు. అలాగే, తెలంగాణకు ఎక్కువ నిధులు రాబట్టడంలో బీజేపీ ఎంపీలు విఫలమయ్యారని సీపీఎం జిల్లా నాయకుడు కోరబోయిన కుమారస్వామి ధ్వజమెత్తారు. నర్సంపేటలోని వరంగల్‌రోడ్డు కూడలిలో సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి ఎండీ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో సంగెంలో వామపక్షాల నాయకులు నిరసన తెలిపారు. అంతేకాకుండా ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో గీసుగొండ మండలంలోని కోనాయిమాకుల స్టేజీ వద్ద వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిపై రాస్తారోకో చేసి ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

వరంగల్‌చౌరస్తా/వర్ధన్నపేట/కరీమాబాద్/నర్సంపేట/నల్లబెల్లి/దుగ్గొండి/సంగెం, ఫిబ్రవరి 19: జిల్లావ్యాప్తంగా బుధవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వరంగల్ 28వ డివిజన్ పరిధిలోని గుజరాత్ సమాజ్ భవన్‌లో గుజరాత్ సమాజ్ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. వర్ధన్నపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని పలుచోట్ల శివాజీ జయంతి నిర్వహించారు. రంగశాయిపేటలోని బొడ్రాయి వద్ద రంగశాయిపేట యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. నర్సంపేట పట్టణంలో శివాజీ చిత్రపటానికి విశ్వహిందూ పరిషత్ భజరంగ్‌దళ్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, ఛత్రపతి శివాజీ సేవాదల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. నల్లబెల్లి మండలంలోని రుద్రగూడెంలో ఘనంగా వేడుకలు జరిగాయి. దుగ్గొండి మండలంలోని శివాజీనగర్, మర్రిపల్లిలో ఆరె కుల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. సంగెంలోని అంబేద్కర్ కూడలిలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

వరంగల్‌చౌరస్తా: వేడుకల్లో పాల్గొన్న సమాజ్ ప్రతినిధులు

PUBLIC NOTICE

This is inform to the general public that my client Mohammed Muddassar Amer, S/o. Mohammed Raziuddin, aged about 34 years, Occupation: Private Employee, R/o. H.No. 2-7-186, Excise Colony, Subedari, Hanamkonda,TS(U), is an agreement holder and intending to purchase Open Plot no. 131, Admeasuring to 236.66 Sq. Yrds and 197.87 Sq. Mtrs, Out of Survey No. 999 of Madikonda Revenue (V) Hanamkonda Dist., Hereinafter referred to as 'SCHEDULED PROPERTY'. Having acquired the same by virtue of Registered Sale Deed vide Document No. 27221 of 2018, Dated: 31.12.2018, Registered at the office of S.R.O Warangal Is bounded by, East:Plot No. 118, West:30 Ft' Wide Road, North:Plot no. 132, South:Plot no. 130 from Dudipala Sravanthi, W/o. Dudipala Samba Reddy, aged about 41 years, Occupation: Housewife, R/o. H: No. 4-66, Mylaram (V), Shayampet Mandal, Mylaram, Warangal (U). Therefore, notice is hereby published call for objections from the general public with regard to the subject cited above, if anyone have any objection please inform to the below mentioned advocate within a week from the date of this publication with documentary proof if any.

SCHEDULE OF PROPERTY

ALL THAT THE PROPERTY Open Plot no. 131, admeasuring to 236.66 Sq. Yrds and 197.87 Sq. Mtrs, Out of Survey No. 999 of Madikonda Revenue (V) Hanamkonda Dist., Hereinafter referred to as 'SCHEDULED PROPERTY'. Having acquired the same by virtue of Registered Sale Deed vide Document No. 27221 of 2018, Dated: 31.12.2018, Registered at the office of S.R.O Warangal, the particulars of which are more vividly given in the schedule annexed hereto. BOUNDED AS FOLLOWS : East: Plot No. 118, West: 30 Ft' Wide Road, North: Plot no. 132, South: Plot no. 130.

Sd/- **MOHAMMED ABDUL HALEEM, CH. VENNELA, G. KALYANI**
Advocates & Associates, # 2-7-554, Excise Colony, Subedari, Hanamkonda, Dist. Cell: 98496-32452

ఆర్థిక సాయం అందజేత

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 19: మృతుడి కుటుంబ సభ్యులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వేముల సంతోష్ కుటుంబ సభ్యులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కుటుంబ భద్రత పథకం ద్వారా రూ. 50 వేలను సంఘం అధ్యక్షుడు గుండా ప్రకాశ్‌రావు బుధవారం అందజేశారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నెక్కొండ, ఫిబ్రవరి 19: నెక్కొండ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు బుధవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి పిల్లలకు పాఠాలు బోధించారు. హెచ్ఎంగా యాకూబ్ అలీ, డీఈవోగా మానస, డిప్యూటీ డీఈవోగా సరస్వతి, ఎంఈవోగా వరశ్రీ వ్యవహరించారు. హెచ్ఎం రంగారావు పిల్లలను అభినందించారు.

పదో తరగతి పరీక్షలు కీలకం

- ప్రతి విద్యార్థి ఇష్టంతో చదవాలి
- 10/10 జీపీఏ సాధనకు కృషి చేయాలి
- ప్రణాళికతో చదివితే ఉత్తమ ఫలితాలు
- కలెక్టర్ సత్యశారద



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ సత్యశారద

కాశీబుగ్గ, ఫిబ్రవరి 19: విద్యార్థి జీవితంలో పదో తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ అని కలెక్టర్ సత్యశారద అన్నారు. ఖిలా వరంగల్‌లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను బుధవారం సాయంత్రం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనా తీరు, పిల్లలకు అందజేస్తున్న స్నాక్స్‌ను పరిశీలించారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఇష్టపడి బాగా చదవాలని సూచించారు. ఈ సందర్భంగా తరగతి గదికి వెళ్లి పలు సబ్జెక్టుల్లో విద్యార్థులను ప్రశ్నలు అడిగారు. ప్రతి విద్యార్థి 10/10 జీపీఏ సాధించాలని సూచించారు. బంగారు భవిష్యత్‌కు ఇప్పటి నుంచే అంకురార్పణ చేసుకోవాలని సూచించారు. ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో చదవాలన్నారు. విధిగా క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తే పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధిస్తారన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేశారు. కాగా, ఉన్నతాధికారులు బుధవారం సాయంత్రం జిల్లాలోని 125 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ప్రత్యేక క్లాసుల నిర్వహణ, స్నాక్స్‌ను పరిశీలించినట్లు కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో డీఆర్వో విజయలక్ష్మి, ఖిలావరంగల్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంఈవో, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలి

నెక్కొండ: పదో తరగతి విద్యార్థులు తగిన ప్రణాళికతో వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. నెక్కొండ హైస్కూల్, ఆదర్శ పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతుల నిర్వహణ, పిల్లలకు అందిస్తున్న స్నాక్స్, అభ్యసన దీపికల మెటీరియల్ పంపిణీని పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఉత్తమ ఫలితాలు సాధించడమే లక్ష్యంగా విద్యార్థులు చదవాలన్నారు. ఆమె వెంట తహసీల్దార్ రాజ్‌కుమార్ ఉన్నారు.

సందేహాలను నివృత్తి చేసుకోవాలి

గిర్మాజీపేట/నర్సంపేట: ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను విద్యార్థులు వినియోగించుకోవాలని, సబ్జెక్టుల్లో ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని వరంగల్ ఎంఈవో గంప అశోక్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. మట్టెవాడ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఆయన పరిశీలించి సూచనలు చేశారు. విద్యార్థులకు అందించే స్నాక్స్‌పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే, నర్సంపేట పట్టణం, మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను నర్సంపేట ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు తనిఖీ చేశారు. వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

పరీక్షల సమయంలో ఆందోళన వద్దు

పర్వతగిరి: విద్యార్థులు పరీక్షల సమయంలో ఆందోళన చెందొద్దని రిటైర్డ్ ప్రిన్సిపాల్, రచయిత, కాలమిస్టు డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి సూచించారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడినిజేయించే పలు అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలకు పుస్తకాలు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం పాకరమేశ్‌బాబు, మడత భాస్కర్ పాల్గొన్నారు. అలాగే, తహసీల్దార్ వెంకటస్వామి మండలంలోని కొంకపాక ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను పరిశీలించారు.

చెరువులో పడి ఒకరి మృతి

మల్లయ్య(ఫైల్)

వర్ధన్నపేట, ఫిబ్రవరి 19: చెరువులో పడి మతిస్థిమితం లేని ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని బొక్కలగూడెం(వెంకట్రావుపల్లె)లో బుధవారం సాయంత్రం వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామ సమీపంలోని చెరువులో ఒకరి మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించి సమాచారం ఇచ్చారు. ఇల్లందకు చెందిన బండి మల్లయ్య(63) కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నాడు. ఈ క్రమంలోనే ఐదు రోజుల క్రితం మల్లయ్య ఇంటి నుంచి వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు గాలిస్తున్నారు. బుధవారం సాయంత్రం బొక్కలగూడెం చెరువులో శవమై తేలాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి

పర్వతగిరి, ఫిబ్రవరి 19: తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని కల్లెడలో జరిగింది. గ్రామానికి చెందిన గీత కార్మికుడు ముంజాల స్వామి(48) బుధవారం రాత్రి కల్లు తీసేందుకు తాటిచెట్టు ఎక్కాడు. ఈ క్రమంలో మోకు జారి కింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా, మృతుడికి భార్య రెండేళ్ల క్రితం చనిపోయింది. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. స్వామి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

జిల్లాకు స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం

గిర్మాజీపేట, ఫిబ్రవరి 19: జిల్లాలో ఇంటర్ వార్షిక మూల్యాంకన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని డీఐఈవో డాక్టర్ శ్రీధర్‌సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో హనుమకొండ, మహబూబాబాద్, వరంగల్, ములుగు, జనగామ, భూపాలపల్లి జిల్లాలకు సంబంధించిన స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం హనుమకొండ ప్రభుత్వ కళాశాలలో ఉండేది. తాజాగా ప్రభుత్వం ఎల్‌బీ కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన స్పాట్ వాల్యూయేషన్ కేంద్రంలో వరంగల్, మహబూబాబాద్, ములుగు జిల్లాలకు సంబంధించిన అధ్యాపకులు పాల్గొంటారని డీఐఈవో వెల్లడించారు.

ఆరోగ్యశ్రీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్‌గా డాక్టర్ నిఖిల్ స్వరూప్

డాక్టర్ నిఖిల్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆరోగ్య మిత్రలు

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 19: రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్‌గా డాక్టర్ నిఖిల్ స్వరూప్ బాధ్యతలు చేపట్టారు. బుధవారం ఆయన ఉమ్మడి జిల్లా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. డిస్ట్రిక్ట్ మేనేజర్ విక్రమ్ ఆధ్వర్యంలో ఆరోగ్య మిత్రలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్యమిత్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి కుమార్, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి అనిల్, కోశాధికారి రాము, సహాయ కార్యదర్శి రజిత, చక్రపాణి, స్వాతి పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి: ఎంఈవో

సంగెం, ఫిబ్రవరి 19: విద్యార్థులు పాఠ్యాంశాలను శ్రద్ధగా విని ఇష్టంతో చదవాలని ఎంఈవో రాము సూచించారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలిగి ఉన్నతస్థాయికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవరావు, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎస్సై నరేశ్, అధ్యాపకులు విజయనిర్మల, బుచ్చిరెడ్డి, నాగరాజు, రాజ్‌కుమార్, సుధీర్‌కుమార్, కుమారస్వామి, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కార్డులు పోస్టు చేస్తున్న తెలంగాణ ఉద్యమకారులు

వర్ధన్నపేటలో 'పోస్టుకార్డు ఉద్యమం'

వర్ధన్నపేట, ఫిబ్రవరి 19: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన వారికి గత ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉద్యమకారుల మండల కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉద్యమకారులు పట్టణంలోని పోస్టాఫీస్‌కు వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కార్డులను పోస్టు చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వేణు, ప్రభాకర్, అశోక్, శ్రీను, మధు, మహేశ్, సురేశ్, చెన్నయ్య, లక్ష్మణ్, సాయన్న, భాస్కర్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీసీల కోటా తేల్చాలి: ఈటల

సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

కాశీబుగ్గ, ఫిబ్రవరి 19: రాష్ట్రంలో బీసీల కోటా తేల్చాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఓసిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి అక్రమాలు మితిమీరిపోతున్నాయని ధ్వజమెత్తారు. తెలంగాణలో 90 శాతం అణగారిన వర్గాలు ఉన్నాయన్నారు. కుల గణనలో బీసీల సంఖ్య ఎలా తగ్గిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి తట్టెడు మట్టి కూడా పోయలేదని, రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. రైతుల భూ సేకరణ కోసం కలెక్టర్లతో కమిటీ వేసి ప్రాంతాల వారీగా వాస్తవ ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యేలు వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, డాక్టర్ వన్నాల వెంకటరమణ, సముద్రాల పరమేశ్వర్, డాక్టర్ కాళీప్రసాద్‌రావు, జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణలో అలసత్వం వహిస్తే చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో కౌసల్య

నల్లబెల్లి, ఫిబ్రవరి 19: మొక్కల సంరక్షణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఆర్డీవో కౌసల్య హెచ్చరించారు. 16వ విడత జాతీయ ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం మండలంలో తనిఖీలు చేపట్టింది. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక తనిఖీ ఇన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్డీవో ఉపాధిహామీ పనులు, మొక్కల సంరక్షణపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, పనులకు సంబంధించిన రికార్డులు స్పష్టంగా లేకపోవడం, వందలాది మొక్కలు ఎండిపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనాలతో పాటు రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలకు రెండు రోజులకోసారి నీరు అందించాలని సూచించారు. చనిపోయిన మొక్క స్థానంలో మరో మొక్క నాటాలన్నారు. అన్ని గ్రామాలను సందర్శించి అభివృద్ధి కుంటుపడకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో నర్సింహమూర్తితోపాటు ఎంపీవో రవిని ఆమె ఆదేశించారు.

అడవులతోనే జీవవైవిధ్యం సాధ్యం: ఎఫ్ఆర్వో

పాములపై అవగాహన కల్పిస్తున్న అటవీ సిబ్బంది

ఖానాపురం, ఫిబ్రవరి 19: అడవులతోనే జీవవైవిధ్యం సాధ్యమని నర్సంపేట ఎఫ్ఆర్వో రవికిరణ్ అన్నారు. జిల్లాలోని వంచనగిరి మోడల్ స్కూల్, కాశీబుగ్గ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 700 మంది విద్యార్థులు పీఎంశ్రీలో భాగంగా బుధవారం పాకాలను సందర్శించారు. సీతాకోక చిలుకల పార్కు, మత్తడి ప్రదేశం, సరస్సును పరిశీలించారు. అనంతరం ఫారెస్ట్ అధికారులు విద్యార్థులకు పాములపై అవగాహన కల్పించారు. అడవులను రక్షించుకోవడమే కాకుండా విధిగా మొక్కలు నాటాలని ఎఫ్ఆర్వో కోరారు. కార్యక్రమంలో డీఆర్వో రీనా, అటవీ శాఖ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాకాల సందర్శన

రాయపర్తి: మండలకేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలల విద్యార్థులు ఖానాపురం మండలంలోని పాకాల బయోడైవర్సిటీ పార్కును సందర్శించారు. గురుకుల ప్రిన్సిపాల్ సముద్రాల సరిత సారథ్యంలో ఆర్టీసీ బస్సులో పిల్లలు స్టడీ టూర్‌కు వెళ్లారు.

నేత ఉత్పత్తులను ప్రతి నెలా ఖరీదు చేయాలి

అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న చేనేత సంఘాల ప్రతినిధులు

టెస్కో జీఎంకు నేత సంఘాల విన్నపం

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 19: చేనేతకు నిలయంగా మారిన ఓరుగల్లు నేత ఉత్పత్తులను ప్రతి నెలా ఖరీదు చేయాలని చేనేత సంఘాల పర్సన్ ఇన్‌చార్జ్‌లు కోరారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో కొత్తవాడ నుంచి పలువురు నేత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి సమస్యలపై టెస్కో జనరల్ మేనేజర్ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. చేనేత సంఘాల్లోని ఉత్పత్తులను నెలనెలా కొనుగోలు చేస్తూ బకాయిలను చెల్లించాలని, మార్జిన్‌ను 9 నుంచి 15 పైసల వరకు పెంచాలని, నేతన్నలకు వేతనాలు పెంచాలని, నేషనల్ హెండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి నూలు, రంగు, రసాయనాలను సరఫరా చేయాలని, ప్రాసెసింగ్ చార్జీలను పెంచాలని కోరారు. కార్యక్రమంలో కొలిపాక మదనయ్య, యెలగం భద్రయ్య, యెలగం వెంకటమల్లు, అడిగొప్పుల సంపత్, దువ్వల రాజేందర్, శంకర లింగం పాల్గొన్నారు.

స్మార్ట్‌సిటీ నిధులు వినియోగించుకోవాలి

స్మార్ట్‌సిటీ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అధికారులు

వరంగల్, ఫిబ్రవరి 19: స్మార్ట్‌సిటీ నిధులను పూర్తిగా వినియోగించుకోవాలని కేంద్ర హౌసింగ్ అఫైర్స్ శాఖ జాయింట్ సెక్రటరీ రూపామిశ్రా అన్నారు. దేశవ్యాప్తంగా ఎంపికైన స్మార్ట్‌సిటీ నగరాల కమిషనర్లతో ఆమె బుధవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్మార్ట్‌సిటీ నిధుల కేటాయింపు, వినియోగంపై సమీక్షించారు. వరంగల్ క్యాంపు కార్యాలయం నుంచి కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే పాల్గొన్నారు. సార్ట్‌సిటీ నిధులతో నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆమె వివరించారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి

స్మార్ట్‌సిటీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. టీచర్ కాలనీ ఫేజ్-1లో సీసీరోడ్డు, వడ్డేపల్లి బండ్ అభివృద్ధి పనులు, పద్మాక్షి రోడ్డు పనులను పరిశీలించారు. అలాగే, స్వచ్ఛ సర్వేక్షణ్-2024 పోటీల్లో నగరానికి మెరుగైన ర్యాంక్ వచ్చేలా కృషి చేయాలని కమిషనర్ అన్నారు. కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడమే లక్ష్యంగా శానిటరీ ఇన్స్పెక్టర్లకు అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. కేంద్రం 54 లక్ష్యాలను సూచించిందన్నారు.

కేసీఆర్, కేటీఆర్‌ను కలిసిన 'కేతిరి'

కేసీఆర్, కేటీఆర్‌తో కేతిరి రాజశేఖర్

కాశీబుగ్గ, ఫిబ్రవరి 19: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేతిరి రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన సమావేశంలో పాల్గొని పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేస్తామని తెలిపారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ నేతలు

కవితకు పుష్పగుచ్ఛం ఇస్తున్న బీఆర్ఎస్ నేతలు

కాశీబుగ్గ, ఫిబ్రవరి 19: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తోపాటు బీఆర్ఎస్ కార్మిక శాఖ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు రూప్‌సింగ్‌ను హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వరంగల్ 14వ డివిజన్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె పార్టీ బలోపేతంపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేతిరి రాజశేఖర్, పత్రి రాజపోశాలు, పత్రి సుభాష్, మల్లూరి ప్రసాద్ పాల్గొన్నారు.

'బొడ్రాయి' పండుగ నిర్వహిస్తాం

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 19: వరంగల్ కొత్తవాడలో బొడ్రాయి పండుగ నిర్వహిస్తామని సత్యనారాయణ తెలిపారు. కొత్తవాడలో బొడ్రాయి పండుగ ఎప్పుడో..? శీర్షికన బుధవారం నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆయన మాట్లాడుతూ ప్రజలు రూ. 12 లక్షల వరకు విరాళాలు రాశారని తెలిపారు. అందులో రూ. 4.50 లక్షలు వసూలైనట్లు పేర్కొన్నారు. ఇందులో రూ. 1.80 లక్షలను డీజే కోసం, రూ. 1.50 లక్షలను అర్చకులకు, రూ. 50 వేలు విగ్రహాల తయారీ కోసం అడ్వాన్స్ ఇచ్చినట్లు చెప్పారు.

మాట్లాడుతున్న రీజియన్ డిప్యూటీ ఆర్ఎం భానుకిరణ్

ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేయాలి

డిప్యూటీ ఆర్ఎం భానుకిరణ్

నర్సంపేట, ఫిబ్రవరి 19: ఆర్టీసీ అభివృద్ధికి ఉద్యోగులు, సిబ్బంది కృషి చేయాలని వరంగల్ రీజియన్ డిప్యూటీ ఆర్ఎం కేశరాజు భానుకిరణ్ అన్నారు. నర్సంపేట ఆర్టీసీ డిపోలో బుధవారం ఫవర్ అంశంపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది ప్రయాణికులకు ఉత్తమ సేవలు అందిస్తూ ఆదాయాన్ని గణనీయంగా పెంచాలన్నారు. ఆర్టీసీ సిబ్బంది సహకారంతోనే మహాలక్ష్మి పథకం విజయవంతంగా ముందుకెళ్తున్నదన్నారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, ఎంఎఫ